వీధి దీపాల సమస్యను పరిష్కరిస్తాం

వీధిలైట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, జనవరి 25: డివిజన్‌లో వీధి దీపాల సమస్యలు సత్వరం పరిష్కరిస్తున్నామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలుగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని, పరిష్కారానికి నూతన వీధి దీపాలు తీసుకువచ్చామన్నారు. ఈ మేరకు శనివారం నూతన వీధి దీపాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, బుచ్చన్న, సిబ్బంది ఉమేష్ పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీనే లక్ష్యం

దేవరయాంజాల్‌లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్ ఉమ శ్రీనివాస్

శామీర్‌పేట, జనవరి 25: తూంకుంట మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పాలకవర్గం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు దేవరయాంజాల్‌లో శనివారం రూ. 60 లక్షలతో సీసీ రోడ్డు, ఓపెన్ జిమ్‌ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవరయాంజాల్ గ్రామంలో ఇప్పటికే సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కౌన్సిలర్లు నర్సింగ్‌రావుగౌడ్, యాదమ్మనర్సింగ్‌రావు, అనిల్‌రెడ్డి, రామ్మోహన్‌రావు, శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ అభివృద్ధికి కృషి

రామంతాపూర్ ఢీమార్ట్ వద్ద హైమాస్టు లైట్స్ ఏర్పాటును పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి.

రామంతాపూర్,జనవరి 25: రామంతాపూర్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటారావు అనారు. శనివారం డివిజన్ పరిధిలోని ఢీమార్టుతో పాటు పలు ప్రాంతాల్లో ఎనిమిది కొత్త హైమాస్టు లైట్స్ ఏర్పాటు చేశారు. వాటిని పరిశీలించిన అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎక్కడ అవసరముంటే అక్కడ హైమాస్టు లైట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ దాసు, లింగం,నగేశ్,దానయ్య,సతీశ్,సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

ఏఎంసీకీ వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ సబితాకిశోర్

మల్కాజిగిరి, జనవరి 25: అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్ కోరారు.శనివారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఏఎంసీ నర్సింహారెడ్డికి కార్పొరేటర్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నారాయణ, అనిల్‌కిశోర్, సైయద్ మోసిన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పనులకు కౌన్సిల్ ఆమోదం

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ శాంతి

జవహర్‌నగర్, జనవరి 25: పెండింగ్‌లో ఉన్న ప్రగతి పనులకు కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం మేయర్ శాంతి ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ శాంతి మాట్లాడుతూ జవహర్‌నగర్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డాకు నాయక్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, మేనేజర్ నగేష్‌బాబు, ఆర్ఓ వెంకటేష్, కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

ఉప్పల్, జనవరి 25: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించక పోతే కఠిన చర్యలు తప్పవని కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ హెచ్చరించారు. చిలుకానగర్ డివిజన్‌లోని శ్రీనగర్‌కాలనీలో రూ.63లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీన్ ముదిరాజ్, డీఈ వినెల్, ఏఈ వినీత్‌రావు, నేతలు ఎదుల కొండల్‌రెడ్డి, కొకొండ జగన్, రామాంజనేయులు, నోబెల్‌రెడ్డి పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల

అర్హులు ఓటు హక్కు కలిగి ఉండాలి

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కలెక్టరేటోలో ర్యాలీ నిర్వహిస్తున్న జిల్లా అధికారులు, ఉద్యోగులు

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 25: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉద్యోగులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కుపై నిర్వహించిన రంగోళీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు, స్వీప్ కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేసిన టీఎస్ఎస్ కళాకారులకు సర్టిఫికెట్లు, మెమోంటోలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా భూసేకరణ అధికారి శంకర్‌కుమార్, డీఆర్‌డీఓ సంబ శివరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

మేడ్చల్: ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ.సుధాకర్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మేడ్చల్ డిపోలో, మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతలపల్లితహసీల్దార్ కార్యాలయాలు, మేడ్చల్, తూంకుంట, గుండ్లపోచంపల్లి, నాగారం, దమ్మాయిగూడ తదితర కార్యాలయాల్లో శనివారం అవగాహన ర్యాలీలు నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహలత, సూపరింటెండెంట్లు, పీఎస్ఎన్ రావు, లక్ష్మణ్, సెక్యూరిటీ ఇన్‌చార్జి నరేందర్ డిపో సిబ్బంది ఉన్నారు.

ఓటరు దినోత్సవంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

ఓటు ప్రాధాన్యతను గుర్తించాలి

ఉప్పల్: ఉప్పల్ తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ వాణిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు, సిబ్బందితో కలిసి ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఓటు హక్కు, ఓటు నమోదు,ఓటు ప్రాధాన్యతను తెలియజేస్తూ, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఎండీ.రఫీయుద్దీన్ హాజరైనారు. ఈమేరకు ఓటు ప్రాధాన్యతపై ప్రతిజ్ఞ చేయించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందినవారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్,విశ్వనాథ్,డా.రవిప్రసాద్, డా.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో నియోజకవర్గం అభివృద్ధి

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్, జనవరి 25: మేడ్చల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దామని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శనివారం ఎమ్మెల్యే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా చేసిన అభివృద్ధితో మున్సిపాలిటీలు, పంచాయతీల్లో సమూల మార్పులు చేసుకున్నాయన్నారు. నగరానికి తీసిపోని విధంగా మేడ్చల్ నియోజకవర్గంలోని కార్పొరేషన్లను, మున్సిపాలిటీలను అభివృద్ధిలో ముందుంచామని చెప్పారు. గత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో గ్రామగ్రామాన వైకుంఠధామాలు, ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు చేశామన్నారు. ఇంకా ప్రజలకు అవసరమగు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ నిధులు తీసుకొచ్చి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, మల్లికార్జున్ ముదిరాజ్, హేమంత్‌రెడ్డి, పెంటయ్య, శ్రీలత శ్రీనివాస్‌రెడ్డి, హంసరాణి, సరస్వతి, మేడ్చల్ పీఏసీఎస్ చైర్మన్ రణదీప్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్‌లో ది విజనరీస్ ఏఐ హాక్ డే

ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కళాశాల యాజమాన్యం

మేడ్చల్,జనవరి 25: విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు అన్ని రంగాల్లో వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి టివి.రెడ్డి అన్నారు. హ్యాక్తోన్ ఐఐఐటీ హైదరాబాద్ విశ్వ, స్వేచ్ఛల సహకారంతో సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ది విజనరీస్ ఏఐ హాక్ డే-2025 శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.వి.రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ట్యాలెంట్‌ను ప్రదర్శించి ఉత్తమ బహుమతులు సాధించి జీవితంలో ఉన్నత స్థాయిలో రాణించాలని కోరారు. విద్యార్థులు విద్యా, వైద్యం, వ్యవసాయం, క్రాఫ్టటెక్ అనే నాలుగు అంశాలపై హ్యాక్తోన్‌లో 66 టీమ్స్ పాల్గొన్నాయన్నారు. 187 మంది విద్యార్థులు పాల్గొని వివిధ రకాల ఏఐ టూల్స్‌ను ఉపయోగించి వారిలో ప్రతిభ ఆధారంగా రకరకాల ప్రాజెక్టులను రూపొందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ టివి.రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శ్రీలత, డైరెక్టర్స్ సరోజా రెడ్డి, అనురాగ్‌రెడ్డి, కోఆర్డినేటర్స్ డాక్టర్ దీపన్, ఆర్యరెడ్డి, ఆర్గనైజర్స్ డాక్టర్ విద్యా రాజశేఖర్, పీఆర్ఓ రవి, సుధాకర్, వివిధ బాగాధి పలులు, అధ్యాపకులు, విద్యార్థులుఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మేడ్చల్,జనవరి25: మేడ్చల్ మున్సిపల్ అత్వెల్లికి చెందిన డి.దివ్య అనారోగ్యంతో వైద్య చికిత్సల కోసం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.27500చెక్కును కౌన్సిలర్ జకట దేవా లబ్ధిదారులకు శనివారం అందజేశారు.

నూతన నియామకం

ఉప్పల్, జనవరి 25: మల్లాపూర్ డివిజన్ భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడిగా మల్లాపూర్‌కు చెందిన గూడూరు శైలేష్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం శైలేష్‌రెడ్డిని నియమిస్తూ, ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా శైలేష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన పార్టీ పెద్దలకు, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఖైదీల సంక్షేమానికి చర్యలు తీసుకుంటాం

న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరైన హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా, న్యాయమూర్తులు

చర్లపల్లి, జనవరి 25: కేంద్ర కారాగారాల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల సంక్షేమానికి చర్యలు తీసుకోవడంతో పాటు హక్కులు, చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ పేర్కొన్నారు. చర్లపల్లి కేంద్ర కారాగారంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సును రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యా మిశ్రా, ఇతర న్యాయ మూర్తులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేసుల్లో కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని, ఖైదీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. జైళ్ల శాఖ రాష్ట్ర డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జైలులోని ఖైదీలకు సౌకర్యాలు కల్పిస్తున్నామని, ముఖ్యంగా ములాఖాత్‌లు కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. జైళ్ల శాఖ ఆధ్వర్యంలో పరశ్రమలు ఏర్పాటు చేసి వారికి ఆయా రంగాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు శిక్ష అనంతరం ఉపాధి కల్పిస్తున్నామన్నారు. అనంతరం హైకోర్టు అడ్మినిస్ట్రేషన్ న్యాయమూర్తి జస్టిస్ అభినంద్‌కుమార్, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బాలా భాస్కర్‌రావు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పంచాక్షరి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కిరణ్‌కుమార్, లిగల్ ఎయిడ్ డిఫెన్స్ సభ్యులు వెంకటరమణలతో పాటు పలువురు న్యాయమూర్తులు పలు అంశాలపై ప్రసగించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ రామచంద్రం, డిప్యూటీ సూపరింటెండెంట్లు శశికాంత్, రత్నంలతో పాటు న్యాయవాదులు, జైలర్లు, డిప్యూటీ జైలర్లు, వార్డెన్లు, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి.

పోచారం,జనవరి25: పోచారం మున్సిపాలిటీ సర్వసభ్య చివరి సమావేశం శనివారం జరిగింది. మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ బి.కొండల్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దాదాపు రూ.2కోట్ల,20లక్షల,87వేల విలువగల పలు అభివృద్ధి పనులకుపాలకవర్గం ఆమోదం తెలిపింది.మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో సీసీ కెమరాల ఏర్పాటు,పారిశుధ్య పనుల నిర్వహణ,సీసీ రోడ్లు,భూగర్భ డ్రైనేజీ తదితర పనుల నిర్వహణకు ఈ నిధులు కేటాయిస్తారని పాలక వర్గం తెలిపింది. అనంతరం పాలక వర్గం వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు,అధికారులు,పారుశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు స్థలాన్ని కేటాయించండి

ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ మేక లలితాయాదవ్

జవహర్‌నగర్, జనవరి 25: రాజీవ్‌గాంధీనగర్‌లో ప్రభుత్వ పాఠశాల స్థానికంగా లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ కార్పొరేటర్ మేక లలితాయాదవ్ శనివారం కలెక్టర్ గౌతమ్ పోట్రు, ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డికి శనివారం కాలనీవాసులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కుమారస్వామి, రాజు, చింత పరమేష్, ప్రతాప్‌రెడ్డి, రాజుగౌడ్ తదితులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మేడ్చల్ విద్యార్థుల ఎంపిక

మేడ్చల్, జనవరి 25 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను ఉత్తమ ప్రతిభను కనబరచాలని ప్రిన్సిపాల్ అరుంధతి అన్నారు. రామాంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో మేడ్చల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడంతో శనివారం మేడ్చల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ అరుంధతి, పీటీ ప్రశాంత్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అరుంధతి, ఉపాధ్యాయులు.

ఎంపీ' వద్దిరాజు'కు ఆహ్వానం

కాప్రా: తన కుమార్తె వివాహానికి రావాలని కోరుతూ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సామాజిక బాధ్యతపై అవగాహన

కీసర, జనవరి 25: మండల పరిధి తిమ్మాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం సామాజిక బాధ్యతపై ఐకం కంపెనీ అవగాహన సదస్సును నిర్వహించారు. సామాజిక అభివృద్ధి, కట్టుబాట్ల గురించి ఐకం కంపెనీ విద్యార్థులతో కలిసి వివరిస్తూ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సావిత్రి, అవినాష్, లింగం, శ్రీనివాస్, నాగజ్యోతి, ఐకం కంపెనీ ఏజీఎం శ్రీపాద్‌కుమార్, ప్లాండ్ హెడ్ ఉమామహేశ్వర్‌రావు, మదన్‌మోహన్, సతీష్‌రెడ్డి, గుర్రప్ప, గాయిత్రి, మాధవ్, రేగన్‌నాయుడు, మూర్తి రాజ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

నేడు పథకాలు ప్రారంభం

కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 25: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను జిల్లాలో ఆదివారం ప్రారంభిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడ్చల్ మండలం సోమారం, శామీర్‌పేట్ మండలం పొన్నాల, ముడుచింతలపల్లి మండలం కేశవరం, కీసర మండలం భోగారం, ఘట్‌కేసర్ మండలం ఘనపూర్ గ్రామాల్లో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పథకాలను ప్రారంభిస్తారని అన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి

ఇందిరానగర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్.

ఘట్‌కేసర్, జనవరి 25: ఘట్‌కేసర్ మున్సిపల్ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దినట్లు ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఘనపూర్ పరిధి ఇందిరానగర్ కాలనీలో రూ.10 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కమిషనర్ చంద్రశేఖర్, బీ బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీల్లో సమస్యలన్నిటిని పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సంగీత ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గోపాల్ రెడ్డి, రూప్‌సింగ్ నాయక్, నాయకులు ముత్యాలు యాదవ్, పరమేష్, సత్తయ్య గౌడ్, అంజనేయులు యాదవ్, నాగరాజు ముదిరాజ్, భాస్కర్, శివాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

చర్లపల్లి, జనవరి 25 : చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ శివసాయినగర్‌లో అధికారుల అలసత్వం కారణంగా నిత్యం డ్రైనేజీ పొంగిపొర్లుతున్నా పట్టించుకునే వారు లేక ప్రయాణికులు, వాహనాదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం వేలాది వాహనాలు తిరిగే రహదారిలో డ్రైనేజీలు పొంగడంతో ప్రతి రోజు నరకయాతన అనుభవిస్తున్నామని వాహనాదారులు, ప్రయాణికులు వాపొతున్నారు. గత రెండు నెలలుగా సంబంధిత అధికారులు, సర్కిల్ సిబ్బందికి ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పొయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, సిబ్బంది దృష్టి సారించి డ్రైనేజీ పొంగిపొర్లకుండా చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్లపై నీరు పారవేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకొవాలని స్థానికులు కొరుతున్నారు.

ఆశవర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలి

మల్కాజిగిరిలోని ప్రభుత్వ దవాఖాన ఎదుట నినాదాలు చేస్తున్న ఆశవర్కర్లు

మల్కాజిగిరి, జనవరి 25: ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనాలు చెల్లించాలని ఆశవర్కర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్సన్ కల్పించాలని మల్కాజిగిరి చౌరస్తా నుంచి ప్రభుత్వ దవాఖాన వరకు ఆశవర్కర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి నర్సింగ రావు, ఆశ వర్కర్స్‌యూనియన్ నాయకులు రేవతి కల్యాణి, సుమలత, హేమలత, వసంత, ఝాన్సీ, సుజాత, శారద తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్, కౌన్సిలర్లకు సత్కారం

నాగారం మున్సిపల్ వైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డిని సత్కరిస్తున్న 17వ వార్డులోని వివిధ కాలనీల నేతలు

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 25: నాగారం మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం పూర్తికావస్తున్న సందర్భంగా శనివారం చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులను ఘనంగా సత్కరించారు. మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు 5 ఏండ్లు చేసిన సేవలకు గుర్తుగా సత్యనారాయణ కాలనీలో ఆత్మీయ అభినందన సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీల నేతలు ,పాల్గొన్నారు.

లక్ష డప్పులు-వేల గొంతులకు మద్దతుగా

బోడుప్పల్, జనవరి25: ఎస్సీ వర్గీకరణకు పార్టీలకతీతంగా అందరూ మద్దతు తెలపాలని బోడుప్పల్ 12వ డివిజన్ స్థానిక బీఆర్ఎస్ నాయకుడు చంటి శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఫిబ్రవరి7న నిర్వహించే మాదిగల మహా ప్రదర్శనో తన వంతుగా సొంత నిధులతో 20 డప్పులను స్థానిక ఎమ్మార్పీఎస్ నాయ